ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, నవంబర్ 1, 2025 | సంపుటి - 22 | సంచిక 40 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## నోటికొచ్చిన హామీలిచ్చి అధికారంలోకి రాక



- రెండేళ్లలోనే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్31(నినాదం):**

రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లో పలువురు ఎంఐఎం నాయకులకు కండువా కప్పి గులాబీ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తాం.. యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు తెలివిగా ఆలోచించాలని పిలుపునిచ్చారు.

2



## రైతులపై మొంథా దెబ్బ

- కొట్టుకు పోయిన కల్లాల్లో ఆరబోసిన ధాన్యం
- కోయని వరి చేలన్నీ నీట మునిగిన దృశ్యం
- గోడదెబ్బ.. చెంపదెబ్బలా రైతుల పరిస్థితి

మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. పలుచోట్ల ఆరబోసిన ధాన్యం కొట్టుకుపోయింది. అలాగే పలుచోట్ల పంటలు నీట మునిగాయి. గోడదెబ్బ చెంపదెబ్బలా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ప్రభుత్వానికి అందిన వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదిక ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఐదు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.పంజా విసిరిన మొంథా తుఫాన్ దాటికి తల్లడిల్లుతున్న అన్నదాతలను, నిరాశ్రయులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల ప్రజలు అర్థిస్తున్నారు.

6

**హైదరాబాద్,అక్టోబర్31(నినాదం):**

మూడు, నాలుగు నెలలు కష్టపడి పెంచి పెద్ద చేసిన పొలాలు చేతికందే దశలో ఒక్క వర్షం అతలాకుతలం చేసింది. రెండు మూడు రోజుల్లో వరి కోయడానికి సిద్ధంగా ఉన్న రైతులను తుఫాను నిండా ముంచింది. కురిసిన భారీ వర్షంతో పొలాలు కింద పడిపోయి మడికట్లలో నీళ్లు నిలిచిపోయి గొలుసు మొత్తం వాలిపోయింది. ఎక్కడో చోట తప్ప దాదాపు అన్ని పొలాలు నేలవాలాయి. వరి కోయని రైతుల పరిస్థితి ఒకలా ఉంటే కోసిన రైతుల కన్నీటి వ్యధ మరో తీరు ఉన్నది. అమ్ముకునేందుకు కళ్ళాల్లో పోసి ఆరబోసిన తరుణంలో వర్షం రావడంతో తడిసి ముద్దయిపోయాయి. వర్షం వస్తుందన్న సమాచారంతో రాశులుగా పోసినప్పటికీ భారీ వర్షానికి తడిసి పోయాయి.



## రూ.1,031 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల

ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

నిధుల విడుదల చేస్తూ డిప్యూటీ సిఎం భట్టి ఆదేశం

తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల బకాయిలతోపాటు పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించిన అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులు సుమారు రూ.1,031 కోట్లను విడుదల చేసింది.

2




## పలువురు ఐఎఎస్‌ల బదిలీ

2

## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్
- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు

తెలంగాణలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమై ఫిబ్రవరి 21వ తేదీ నాటికి పూర్తవుతాయని పేర్కొంది.

## 'మేక్ ఇన్ సౌత్, స్కేల్ ఫర్ ది వరల్డ్ కోసం

# కలిసి పని చేద్దాం

- జీడీపీ అంటే 'గ్రాస్ ఎంపవర్మెంట్ ఆఫ్ పీపుల్'
- మూల స్థంభాలుగా అర్బన్ ఇంజిన్, ఇండస్ట్రియల్ హార్ట్ ల్యాండ్, రూరల్ ట్రాన్స్ఫర్మేషన్ జోన్
- కీలక పారిశ్రామిక కారిడార్ గా ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతం
- 'సీఐఐ సదరన్ రీజినల్ కౌన్సిల్' సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు పిలుపు

తుపాను బాధిత కుటుంబాలను ఆదుకోండి: కార్పోరేట్ సంస్థలకు మంత్రి పిలుపు



**హైదరాబాద్,అక్టోబర్31(నినాదం):**

మా ప్రభుత్వం దృష్టిలో 'జీడీపీ' అంటే కేవలం 'గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్' కాదని, గ్రాస్ ఎంపవర్మెంట్ ఆఫ్ పీపుల్(జీఈపీ) అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. భారత్ '15' ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారే ప్రయాణంలో 'తెలంగాణ'ను కీలక భాగస్వామిగా మార్చుతామన్నారు. శుక్రవారం బేగంపేట్‌లోని ఐటీసీ కాకతీయలో నిర్వహించిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సదరన్ రీజినల్ కౌన్సిల్ సమావేశంలో 'డ్రైవింగ్ ఇండస్ట్రియల్ గ్రోత్ అండ్ ఇన్నోవేషన్; తెలంగాణ రోడ్ మ్యాప్ టూ త్రీ ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ' అనే అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు.

2



## ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకెళ్తున్నాం
- అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించండి
- కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి పొంగులేటి పిలుపు

ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నామని గడచిన 22 నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడతాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

2

## సలహాదారులుగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు

ఇద్దరికీ క్యాబినేట్ హోదాతో నియామకాలు

కేబినేట్ మీటింగ్‌కు హాజరయ్యేలా సుదర్శన్‌కు వెసలుబాటు

**హైదరాబాద్,అక్టోబర్31(నినాదం):**

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగించింది.

## ప్రాణం తీసిన కరెంటు.. అంతా సైలెంటు

- కరెంటు తీగకు గొర్లకాపరి బలి
- గౌరెడ్డిపేట ఇటుక బట్టీలో ఘటన
- ఫిర్యాదులేదు,చర్యలులేవు
- చిదంబర రహస్యంగా మల్లేష్ మృతి





**పెద్దపల్లి రూరల్,అక్టోబర్ 31(నినాదం):**

ఓ ఇటుక బట్టీ నిర్వాహకుని నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైంది. బ్రతుకుదెరువు కోసం బయటికెళ్లిన గొర్లకాపరి విగతజీవిగా మారాడు.విషయం బాహాటమే అయినా అధికారిక ప్రకటనకు నోచుకోలేదు. ఆ చావుకు కారకులు,చర్యలు తీసుకోవాల్సిన బాధ్యులేకాదు బాధితులనుండీ ఎలాంటి ఫిర్యాధు లేకపోవటం అతిపెద్ద చిదంబర రహస్యంగా మారింది.

**వివరాలివి...**

బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని గౌరెడ్డి పేట గ్రామానికి చెందిన దాగేటి మల్లేష్ గొర్ల కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. తన నిత్య కృత్యంలో భాగంగా శుక్రవారం రాఘవాపూర్ గ్రామ శివారులోగల ఓ ఇటుక బట్టీ సమీపంలోకి వెళ్లాడు. కాగా గొర్రెలను మలిపే క్రమంలో అక్కడ కింద వ్రేలాడి ఉన్న సదరు బట్టీకి చెందిన కరెంటు వైరు తగిలింది.దీంతో మల్లేష్ ( 40 ) అక్కడికక్కడే మృతిచెందాడు. దీనిపై సమాచారం అందుకున్న రూరల్ ఎస్సై మల్లేష్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా ఈ ఘటనకు కారణం సదరు బట్టీ యజమాని నిర్లక్ష్యమేనని అక్కడ విగతజీవులుగా పడిఉన్న గొర్రె,మల్లేష్ మృతదేహాలే చెబుతున్నాయి. అయినా ఉదయంనుండి సాయంత్రం వరకూ ఏ అధికారినుండీ ఎలాంటి ప్రకటన వెలువడకపోవటం పలు మానాలకు తావిస్తోంది.

## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్
- సిఎం రేవంత్ , మంత్రులు తదితరుల హాజరు

2






# అధికారుల్లో సమన్వయ లోపం

- వరంగల్ వరదల్లో స్పష్టంగా కనిపించింది
- ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- మొంథా తుఫాన్‌తో 12జిల్లాల్లో ప్రభావం
- పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు
- మృతి చెందిన వారికి 5లక్షల పరిహారం
- ఎకరా పంట నష్టానికి 50వేలు చెల్లింపు
- ఇసుకమేటలు తొలగించేందుకు ప్రణాళికలు
- వరంగల్ వరద ప్రాంతాల్లో సిఎం ఏరియల్ సర్వే
- కలెక్టరేట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష

2



**హనుమకొండ,అక్టోబర్31(నినాదం):**

మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు.

## మార్కెట్

# నష్టాల్లో ముగిసిన సూచీలు..

### 460 పాయింట్లు క్షీణించిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. పెట్టుబడిదారులు అమెరికా ఫెడ్ రిజర్వ్ రేట్లపై అప్రమత్తత పాటించడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ తదితర అంశాలు.. దేశీయ స్టాక్ మార్కె ట్‌పై ప్రభావం చూపించాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు తర్వాతి గంటల్లో ఒత్తిడికి లోనై పడిపోయాయి. ముఖ్యంగా హెల్త్‌కేర్, మెటల్, పవర్ రంగాల్లో నష్టాలు నమోదయ్యాయి. సెన్సెక్స్ 460 పాయింట్ల మేర క్షీణించగా.. నిఫ్టీ 150 పాయింట్లకు పైగా తగ్గింది. సెన్సెక్స్ ఈ ఉదయం 84,379.79 పాయింట్ల (క్రితం ముగింపు 84,404.46) వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 84,712.79 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సూచీ చివరకు 465.75 పాయింట్ల నష్టంతో 83,938.71 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 155.75 పాయింట్లు నష్టపోయి 25,722.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో ఎటెర్నల్, ఎన్‌టీపీసీ, కొటక్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బీఈఎల్, ఎల్‌అండ్‌టీ, టీసీఎస్, ఐటీసీ, ఎస్‌బీఐఎన్ లాభపడ్డాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 88.77గా ఉంది.

## భారత్‌లో టెస్లా, స్టార్‌లింక్ నియామకాలు షురూ!




ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా శాటిలైట్ ఇంటర్నెట్ సేవలందించే స్టార్‌లింక్ దేశీయంగా ఉద్యోగ నియామకాలు ప్రారంభించాయి. ముంబయి, దిల్లీ, పుణెలోని పనిచేసేందుకు టెస్లా ప్రకటన ఇవ్వగా.. త్వరలో వాణిజ్య సేవలందించేందుకు సిద్ధమవుతున్న స్టార్‌లింక్ కూడా బెంగళూరు కేంద్రంగా పని చేసేందుకు నియామకాలు మొదలుపెట్టింది.

**టెస్లాలో 34 మంది...** దేశీయంగా ఈ ఏడాది మోడల్ 'వై'తో విక్రయాలు ప్రారంభించిన టెస్లా.. తాజాగా 34 మంది ఉద్యోగులను నియమించుకునేందుకు ప్రకటన ఇచ్చింది. వీరు ముంబయి, దిల్లీ, పుణె కేంద్రంగా పనిచేయాల్సి ఉంటుంది. ఇందులో దేశీయంగా ఆటోపైలట్ మోడ్‌ను అభివృద్ధి చేసేందుకు వెహికల్ ఆపరేటర్ పోస్ట్ కూడా ఉంది. టెస్లా కెరీర్ పేజీలో ఆయా ఉద్యోగాలను లిస్ట్ చేసింది. సప్లై చైన్‌బీ ఇంజినీరింగ్ ఐటీబీ సేల్స్, కస్టమర్ సపోర్ట్‌బీ ఏఐ, రోబోటిక్స్‌బీ వెహికల్ సర్వీసెస్‌బీ ఆపరేషన్స్ అండ్ బిజినెస్ సపోర్ట్‌బీ ఛార్జింగ్‌బీ హెచ్‌ఆర్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్టనుంది. టెస్లా కెరీర్స్ లేదా ఇతర జాబ్ పోర్టళ్ల ద్వారా ఆయా ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. వివిధ దశల్లో వడపోత అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు చేపట్టనున్నారు.

**స్టార్‌లింక్‌లో..** దేశంలో తక్కువ లేటెన్సీ కలిగిన బ్రాడ్‌బ్యాండ్ సేవలను తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్న స్పేస్‌ఎక్స్ అనుబంధ స్టార్‌లింక్ కూడా నియామక ప్రక్రియను చేపట్టింది. తొలిదశ నియామక ప్రక్రియలో భాగంగా ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్ విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అకౌంటింగ్ మేనేజర్, పేమెంట్ మేనేజర్, సీనియర్ ట్రెజరీ అసిస్ట్, ట్యాక్స్ మేనేజర్ వంటి ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు స్పేస్‌ఎక్స్ తన కెరీర్ పేజీలో పేర్కొంది. బెంగళూరులో వీరంతా పని చేయాల్సి ఉంటుంది. మరోవైపు స్టార్‌లింక్ ఎర్త్ స్టేషన్ల ఏర్పాటుకు యోచిస్తోంది. ప్రభుత్వం నుంచి కీలక అనుమతులు లభిస్తే ఈ ఏడాది ఆఖర్లో లేదంటే 2026 ప్రారంభంలో ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించే లక్ష్యంతో ముందుకెళ్తోంది.

## పాముల దడ...

# పందుల బెడద

- నిత్యం దోమలతో కుస్తీ
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కంపు
- రహదారుల ఆక్రమణ
- పార్కింగ్ స్థలం లేకుండా ఇంటి నిర్మాణాలకు అనుమతులు
- హౌసింగ్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలు
- మిషన్ భగీరథ మంచినీటికి మంగళం
- రోజురోజుకీ పెరిగిపోతున్న అంటురోగాలు
- పడకేసిన పారిశుధ్యం పట్టించుకోని అధికారులు





**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 31 (నినాదం):** నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో అనేక సమస్యలు తిష్ట వేసి కూర్చున్నాయి 6, 16, 17 వార్డులలో ఈ సమస్య మరింత జఠిలంగా మారింది 16వ వార్డులో 1000 గజాల స్థలంలో చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి దాన్ని అలాగే వదిలివేయడంతో అందులో పెద్ద పెద్ద వృక్షాలు చెట్ల పొదలు పెరిగి ఒక చిట్టడివిని తలపిస్తుంది. దానికి పక్కనే ఉన్న ఖాళీ స్థలం లో చెట్లు మొలవడంతో ప్రహరి గోడలో ఉన్న చెట్లలో నుంచి 12 అడుగుల పాములు బయటికి వచ్చి ఇళ్లలోకి దురుతున్నాయని దీంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క ఖాళీగా ఉన్న స్థలాలలో పందులు గుంపులు గుంపులుగా వచ్చి చిన్న పిల్లలను కరిచేందుకు ప్రయత్నిస్తుండడంతో భయంతో బెంబేలెత్తిపోతున్నాం పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాలలో నాగర్ కర్నూల్ జిల్లా ఒకటి ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో అంతే వేగంగా జిల్లా కేంద్రంలో సమస్యలు కూడా విస్తరించాయి. పట్టణంలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో ఈగలు దోమలు వ్యాప్తి చెంది నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ వాసులు రాత్రి పగలు అనే తేడా లేకుండా నిత్యం ఈగలు దోమలతో కుస్తీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిండి పొంగిపొర్లుతున్నాయి దీంతో చేసేదేమి లేక పక్కనే ఉన్న మోరి కాలువలోకి మళ్లించడంతో మురికి కాలువలో వస్తున్న వాసనతో వాహనదారులు పాదాచారులు కాలనీవాసులు కంపుభరించలేకపోతున్నా మంటున్నారు మునిసిపాలిటీ విస్తరించడంతో ప్రధాన రహదారి కిరివైపులా ఉన్న దుకాణ సముదాయాల ముందు వాహనాలు నిలవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో దాని అభద్రతాభావానికి గురవుతున్నామన్నారు. గృహ నిర్మాణాలకు పార్కింగ్ స్థలం లేకుం డానే ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంతో రోడ్డు కిరువై పులా వాహనాలు నిలపడంతో అత్యవసర సమయాల్లో ప్రాణాయ పాయ స్థితి ఏర్పడ్డ సంఘటనలు కూడా ఉన్నాయంటూ ఆరోపి స్తున్నారు. గత ప్రభుత్వంలో 75 గజాలలోపు ఉన్నస్థలంలో గృహాలు నిర్మించుకునేందుకు ఒక రూపాయి అనుమతినిచ్చిందని అదే అనుమతితో జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై కమర్షియల్ బిల్డింగ్ నిర్మించారు ఈ వార్త పలు దినపత్రికలలో ప్రచు రితమైన షోకాస్ నోటీసులు జారీ చేశామని మున్సిపల్ అధికారులు చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారే తప్ప నేటికీ అనుమతి లేని కమర్షియల్ బిల్డింగ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనర్హం 16, 17వ వార్డులలో మిషన్ భగీరథ మంచినీటిలో ఫ్లోరైడ్ నీళ్లు వస్తున్నాయని పలు దినపత్రికలలో వార్త కథనాలు ప్రచురితమైన మిషన్ భగీరథ మంచి నీటిని నిలువ చేసేందుకు మంచినీటి ట్యాంకులు నిర్మించాలని వాటికి నిధులు కూడా మంజూరయ్యాయని త్వరలోనే ట్యాంకుల నిర్మాణం చేపట్టి మున్సి పాలిటీలో మంచినీటి సమస్య లేకుండా చేస్తామని అధికారులు చెప్పినా నేటికి ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో మిషన్ భగీరథ మంచినీటికి మంగళం పాడారంటూ పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పత్తా మున్సిపాలిటీలో కొన్ని వార్డులకు చేత్త సేకరణ వాహనం వెళ్లకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోవడంతో పందులు ఈగలు దోమలు పెరిగిపోయాయని దీంతో డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా రోగాలతో ఆసుపత్రుల పాలవుతున్నామని రోజురోజుకీ పెరిగి పోతున్న అంటురోగాలతో సతమతమవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మున్సిపాలిటీ పరిధిలో డెంగ్యూ మలేరియా టైఫా యిడ్ కేసులు లెక్కకు మించి ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుందన్నారు వార్డ్ అధికారులను నియమించినప్పటికీ వార్డు అధికారులు తమ తమ వార్డులో పర్యటించి సమస్యలు పరిష్క రించాలి కానీ వార్డు అధికారి తమ తమ వార్డులలో సమస్యల పరిష్కారం కోసం వార్డ్ సందర్శనలు చేయడం లేదని పట్టణంలో పారిశుద్యం పడకేయడంతో పలు మార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అధికారులు నేపాన్ని ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర విడి మున్సిపాలిటీలో పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని పాలకులు పట్టించుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.



మాది ఆరో వార్డు మా గల్లీలో ఎప్పటి నుండో చెత్త బండి రావడం లేదు గతంలో రోడ్లు బాగుం డేవి కాదు కానీ ఇప్పుడు సిసి రోడ్లు అయ్యాయి అయినా కూడా ఇప్పటికీ చెత్త బండి రాకపోవ డంతో ఇళ్లల్లో చెత్త పేరుకుపో యింది తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం ఇప్పటికైనా అధికారులు స్పందించి మా గల్లీకి చెత్త బండి పంపించాలి.

**లక్ష్మీ కళ ఆరో వార్డు మహిళ**



16వ వార్డులో అడవిని తలపించే విధంగా ఖాళీ స్థలంలో మొలిచిన చెట్లు చెట్ల పొదల్లో ఉంటున్న పాముల వల్ల ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నాం. సాయంత్రం వేళ చిన్న శబ్దం అయ్యిందంటే పాము వచ్చిందంటూ చిన్నపిల్లలు భయంతో బెంబేలెత్తిపోతున్నారు పలుమార్లు మునిసిపల్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు దీనికి తోడు పందులు కూడా గుంపులు గుంపు లుగా తిరుగుతూ చిన్నపిల్లలు చూస్తే చాలు కరిచేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. మేము జిల్లా కేంద్రంలో ఉన్నామా లేక అడవిలో ఉన్నామా మాకే అర్థం కావడం లేదు ఇప్పటికైనా కనీసం మున్సిపల్ అధికారులు స్పందించి పాముల భయం నుండి కాపాడాలని కోరుతున్నాం.

**పల్లెమోని శ్రీనివాస్ 16వ వార్డు వాసి**



కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలిగింది వర్షాలు తగ్గ గానే పారిశుద్ధ్య పనులు ప్రారంభిస్తాం ఖాళీగా ఉన్న ప్లాట్ల యజమానులతో మాట్లాడాము మూడు రోజుల్లో చెట్లు పొదలు తీసేసి సమస్యను పరిష్కరిస్తాం పట్టణంలో దోమల నివారణకు ఫాగింగ్ బ్లీచింగ్ చేయించి దోమలు పెరగకుండా. నివారణకు చర్యలు తీసుకుం టాం నిన్న మొన్న కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీలు జామ్ కావడంతో డ్రైనేజీలు నుండి పొర్లుతున్నాయి వాటిని వెంటనే పరిశీలించి ఎక్కడెక్కడ జాం అయ్యాయో వాటిని శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం రహదారులపై వాహనాలు పార్కు చేయకుండా ట్రాఫిక్ పోలీసులతో కలిసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాంహౌసింగ్ అన్మాతుల్లో కమర్షియల్ నిర్మాణాలు చేపట్టిన యజమా నులకు గతంలో షోకాస్ నోటీసులు ఇచ్చాము వారం లోపు స్పందించకపోతే చర్యలు చేపడతాం. మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకులు మున్సిపాలిటీ పరిధిలో నిర్మించాల్సి ఉంది వాటికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అమృత్ జల్ పథకంలో భాగంగా నిధులు మంజూరు అయ్యాయి మూడు వాటర్ ట్యాంకుల పనులు ప్రారంభించాము 40 కిలోమీటర్ల పైప్ లైన్ పనులు కూడా స్థానిక ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తాం.

**నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి..**

# తెలుగు భాషలో పురుషాధిపత్యం

***సమాజానికీ, సంస్కృతికీ, సాహిత్యానికీ, భాషకూ విడదీయరాని సంబంధం ఉంది. ఒక సమాజంలోని అంశాలన్నీ ఆ సమాజంలోని వ్యవహర్తల భాషలో ప్రతిబింబిస్తాయి. సమాజంలో ఉన్నకులాలూ, మతాలూ, వర్గాలూ, వాటి మధ్య ఉన్న హెచ్చుతగ్గులూ వారి భాషలో కూడా కనిపిస్తాయి. అలాగే, ఆ సమాజంలోని వ్యవహర్తల ఆచారాలూ, సంప్రదాయాలూ, పండుగలూ, పబ్బాలూ, కట్టూ, బొట్టూ, ఆహారమూ, అలవాట్లు, నమ్మకాలూ, నైతిక విలు వలూ వారి భాష రూపొందడానికి తోడ్పడతాయి. వారి భాష ద్వారానే వ్యక్తము వుతాయి. అలాగే వారి సాహిత్యం కూడా వారి భాష ద్వారానే వ్యక్తమవు తుంది. సమాజంలో స్త్రీలు సగభాగం. పురుషులు సగభాగం. వారి మధ్య శారీరకమైన భేదాలే తప్ప ఇతర భేదాలు ఉండకూడదు. స్త్రీపురుషులిద్దరికీ సమాజంలో సమానమైన ప్రాధాన్యం ఉండాలి. కానీ, మనది పితృస్వామ్య సమాజం. సమాజంలో, కుటుంబంలో పురుషుడే ఆధిపత్యం వహిస్తున్నాడు. ఈ పురుషాధిపత్యం తెలుగు సాహిత్యంలో స్పష్టంగా కనిపిస్తుంది. తెలుగు భాష కూడా పురుషుడి దృక్కోణం లోనుంచే నిర్మించబడింది. తెలుగు భాషలో అనేక పదాలూ, పదబంధాలూ, జాతీయాలూ, సామెతలూ స్త్రీలను కించపరిచేవి గానూ, మన సమాజంలో నెలకొన్న పురుషాధిపత్యానికి అద్దంపట్టేవి గానూ ఉన్నాయి. కొన్ని వ్యాకరణాంశాలు కూడా స్త్రీలను జంతువులతో జమ కట్టి చూపిస్తున్నాయి. తెలుగు భాషలో ప్రతి బింబించిన పురుషాధిపత్యాన్ని ఉదాహరణలతో సహా చూపించడమే ఈ పత్రం ఉద్దేశం.***

**తెలుగు పదాల్లో పురుషాధిపత్యం...**

పతితో మాత్రమే శారీరక సంబంధం కలిగిన స్త్రీ అని చెప్పడానికి 'పతివ్రత' అనే మాట ఉన్నట్లు భార్యతో మాత్రమే శారీరక సంబంధం కలిగిన పురుషుడిని సూచించడానికి 'పత్నీవ్రతుడు' అనే మాట తెలుగులో లేదు ('ఏకపత్నీవ్రతుడు' అనే మాట తెలుగులో ఉంది. ఎడిటర్). 'పాతివ్రత్యం' అనే మాట ఉందిగాని 'పత్నీవ్రత్యం' అనే మాట లేదు. 'పతిదేవుడు' అనే మాట ప్రాచీన సాహిత్యంలో కనిపిస్తుందిగాని, 'పత్నీదేవత' అనే మాట ఎక్కడా కనిపించదు. "జాతిపిత" అనే మాట మాత్రమే వాడుకలో ఉందిగాని "జాతి మాత" అనే పదం తెలుగువారి వాడుకలో లేదు. భర్త చనిపోయిన స్త్రీని సూచించడానికి తెలుగులో 'ముండ', 'విధవ' "వితంతువు" అనే మాటలున్నట్లుగా, భార్య చనిపోయిన పురుషుడిని సూచించడానికి తెలుగులో మాటలు లేవు. భర్త సజీవంగా ఉన్న స్త్రీని సూచించడానికి తెలుగులో 'ముత్తైదువ' అనే పదముంది. కాని, భార్య సజీవంగా వున్న పురుషుడిని సూచించడానికి తెలుగులో పదం లేదు. భర్త సజీవంగా ఉండడం అనేది స్త్రీకి గౌరవప్రదం అయినప్పుడు భార్య సజీవంగా ఉండడం అనేది పురుషుడికి గౌరవప్రదమే కదా. వ్యభిచరించే స్త్రీని సూచించడానికి వేశ్య, సాని, తొత్తు, అంగడి బొమ్మ, భోగంది, చినాలిది, కాల్ గర్ల్ (ప్రాచీన కావ్యభాషలో వెలయాలు, కులట, వారకాంత, పడుపుకత్తె, పణ్యస్త్రీ, జారస్త్రీ) మొదలైన అనేక పదాలుండగా, వ్యభిచరించిన పురుషుడిని సూచించడానికి వాడుక తెలుగులో ఒక్కపదమైనా లేకపోవడం గమనార్హం. సపత్నీ అనే అర్థంలో 'సవతి' పదం వాడుకలో ఉంది. ఒక పురుషుడు మరో పురుషుడిని తిట్టడానికి అతని తల్లిని కులటను చేసే తిట్టుపదాలు ఉన్నట్లుగా ఒక స్త్రీనో, పురుషుడినో తిట్టడానికి ఆమె లేదా అతని తండ్రి శీలాన్ని నిందిస్తూ తిట్టేమాట తెలుగులో లేదు. ఒక పురుషుడిని స్త్రీ తిట్టాలన్నా మరో స్త్రీని (అతని తల్లిని) తిట్టే తిట్లున్నాయి. ఒక స్త్రీ తన భర్తను గౌరవంగా సంబోధించడానికి 'ఏమండీ' అనే పదమున్నట్లుగా ఒక పురుషుడు తన భార్యను గౌరవంగా సంబోధించడానికి పదం లేదు భర్త జీవించివున్న స్త్రీని "పుణ్యస్త్రీ" అంటారు. భార్య జీవించి ఉన్న పురుషుడిని సూచించడానికి ఇదే అర్థంలో "పుణ్యపురుషుడు" అనే పదంలేదు. "పురోహితుడు" అనే పదం వాడుకలో ఉందిగాని "పురోహితురాలు" అనే పదం వాడుకలో లేదు. స్త్రీని "అబల" అంటారు. మరి మగవాళ్ళందరికీ సమానమైన బలం ఉందా? బలహీనుడైన పురుషుడిని తెలపడానికి పదంలేదు. "మంత్రి", "కార్యదర్శి" అనగానే పురుషులే మనకు గుర్తుకు వస్తారు. స్త్రీలు గుర్తుకురారు. "ఇల్లాలు", "గృహిణి" అనే పదాలు "పెళ్ళయిన స్త్రీ" అనే అర్థంతోపాటు స్త్రీల జీవితం ఇంటికి మాత్రమే పరిమితమని సూచిస్తున్నాయి. నేటికాలంలో గ్రామీణ పేద స్త్రీలు కూలిపనులు చేస్తున్నారు. మధ్యతరగతి స్త్రీలూ, ధనికవర్గం స్త్రీలూ ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంటికి మాత్రమే పరిమితం కావడంలేదు. మంగళసూత్రం, నల్లపూసల గొలుసు, మెట్టెలు ఒక స్త్రీకి పెళ్ళయిందనే విషయాన్ని తెలిపే చిహ్నాలు. ఒక పురుషుడికి పెళ్ళయిందనే విషయాన్ని తెలిపేందుకు ఇలాంటి చిహ్నాలే లేవు. వాటిని సూచించే పదాలూ లేవు. పుట్టినిల్లు, మెట్టినిల్లు అనే పదాలను స్త్రీల విషయంలోనే వాడుతారు, పురుషుల విషయంలో వాడరు. ఒక భాషనుంచి పుట్టిన లేదా ఏర్పడిన భాషలను తెలుగులో "సోదర భాషలు" అంటారు. "సోదరీ భాషలు" అని అనరు. తెలుగులో సోదర భాషలు అని పేర్కొనే వాటిని ఇంగ్లీషులో "సిస్టర్ లాంగ్వేజస్" అంటున్నారు. ఆడపిల్లని "దయ్యం" అని తిట్టడం, లేదా "ఓ దయ్యం ఇటురా" అని పిలవడం సర్వ సాధారణంగా వినిపిస్తుంది. ఆడపిల్లలు దయ్యాలైతే, మరి మగపిల్లలు దేవుళ్ళా? పురుషులను ప్రశ్నించే స్త్రీలనూ, లేదా ఎదుటివారితో గట్టిగా మాట్లాడే స్త్రీలనూ, గట్టిగా వాదించే స్త్రీలనూ "గయ్యాళి"/"గయ్యాలిది" అని అంటుంటారు. ప్రశ్నించడం, వాదించడం, గట్టిగా మాట్లాడడం తప్పా?

**తెలుగు నుడికారాల్లో పురుషాధిపత్యం...**

పెళ్ళీడుకొచ్చిన ఆడపిల్లని "గుండెలమీద కుంపటి"గా భావించడం అందరికీ తెలిసిందే. తమ శక్తికి మించి వరకట్నం, ఆడబిడ్డ(ల) కట్నం ఇవ్వాల్సి రావడం, ఆర్భాటంగా పెళ్ళి చెయ్యాల్సిరావడం, ఆడపిల్ల పెళ్ళి సందర్భంగా దగ్గరి బంధువులకు సారెలూ, చీరలూ పెట్టాల్సిందే రావడం వంటివి భరించలేని తల్లిదండ్రులు పెళ్ళీడుకొచ్చిన ఆడపిల్లను గుండెలమీద కుంపటిగా భావిస్తున్నారు. ఈ నుడికారం ఈ విషయాలన్నింటినీ సూచిస్తున్నది. పెళ్ళికాకముందే ఒక యువతి పురుషుడితో శారీరక సంబంధం పెట్టుకుంటే 'కాలుజారింది' అన్నట్లుగా పెళ్ళి కాకముందే స్త్రీతో శారీరక సంబంధం పెట్టుకున్న పురుషుడిని 'కాలుజారాడు' అని అనడంలేదు. స్త్రీ వ్యభిచరిస్తే 'రంకాడింది' అంటారు. అదే మగవాడు వ్యభిచరిస్తే 'రంకాడాడు' అని అనడంలేదు. మంచి రసికుడని అంటారు. అదేదో గొప్పయినట్లు. నేను చెప్పినట్టు వినకపోతే "నీ పెళ్ళిచేస్తా", "నీ లగ్గమైతది" అంటుంటారు. పెళ్ళి అనేది శిక్షలా మారిందని ఈ నుడికారాన్నిబట్టి తెలుస్తోంది. పెళ్ళి శిక్షలా మారడం అనేది పురుషుల విషయంలోనూ కొంత వర్తించినా స్త్రీల విషయంలో నూటికి నూరుశాతం నిజం. 'నీ ఆలి ముండ మొయ్య' అనే తిట్టు వుందిగాని, నీ మొగుడు ముండమొయ్య అనే తిట్టులేదు. అంటే ముండమొయ్యడం అనేది స్త్రీకి అవమానకరమైన దశ అని తెలుస్తున్నది. భార్య చనిపోవడం మగవాడికి అవమానకరం కాదని కూడా తెలుస్తున్నది. నువ్వు కొడితే ఊరుకోవడానికి నేనేమీ "గాజులు తొడుక్కోలేదు" అంటుంటారు మగ వాళ్ళు. అంటే, గాజులు తొడుక్కునే స్త్రీలు అసమర్థులనీ, చేతగానివారనీ ఇక్కడ అర్థం ధ్వనిస్తున్నది. "ఆడంగి వెధవ" "ఆడిబోకులోడా" అని కొంత మంది పురుషులను తిడుతుంటారు. ఆడ లక్షణాలు ఉండడం నీచమైన విషయమని ఇక్కడ అర్థం ధ్వనిస్తున్నది. కొంతమంది మగవాళ్ళకు ఆడ లక్షణాలుండడం అనేది జెనెటిక్ సమస్య. కొంచెం స్వేచ్ఛగా, ధైర్యంగా తిరిగిన యువతిని "మగ రాయుడిలా ఏమిటా తిరగడం" అని తల్లిదండ్రులు ప్రశ్నించడం కూడా వింటుంటాం. అంటే మగపిల్లలే తిరగాలా? ఆడపిల్లలు ఇంట్లోనే కూర్చోవాలా? "వంటింటి కుందేలు" అనే నుడికారం స్త్రీ జీవితం వంటింటికి మాత్రమే పరిమితం చెయ్యబడింది అనే విషయాన్ని స్పష్టంగా తెలుపుతున్నది. పెళ్ళైన ఆడవాళ్ళను దీవించేటప్పుడు "దీర్ఘ సుమంగళీభవ" (దీర్ఘకాలంపాటు నీవు సుమంగళిగా ఉండు. అంటే, నీ భర్త చిరకాలం జీవించుగాక అని అర్థం) అని దీవిస్తారు, పెళ్ళైన మగవాళ్ళను "దీర్ఘాయుష్మాన్ భవ" (దీర్ఘ కాలంపాటు నీవు జీవించు) అని దీవిస్తారుగాని "నీ భార్య దీర్ఘ కాలంపాటు జీవించుగాక" అని దీవించరు.

**తెలుగు సామెతల్లో పురుషాధిపత్యం...**

"ఆడదాని చేతి అర్థమూ, మగవాడి చేతి బిడ్డ బతకదు" అనే సామెత ఆడవాళ్ళు ఆర్థిక విషయాలను సమర్థవంతంగా నిర్వహించలేరని చెప్తున్నది. కానీ, అరుంధతీ భట్టాచార్య, చందనా కొచ్చర్, నిర్మలా సీతారామన్ లాంటి సమర్థులైన స్త్రీలు ఎందరో ఉన్నారు. "ఆడి పెత్తనం బోడిపెత్తనం" అనే సామెత ఆడవాళ్ళ పెత్తనం నీచమైనదని చెప్తున్నది. "ఆడపెత్తనం, తంబళ్ళ దొరతనం" అనే సామెత ఆడవాళ్ళు, తంబళ్ళు అధికారులుగా పనికిరారని సూచిస్తున్నది. "బహునాయకం, బాలనాయకం, స్త్రీనాయకం" అనే సామెత అనేక మంది నాయకులు ఉండడం, బాలురు నాయకులుగా ఉండడం, స్త్రీలు నాయకులుగా ఉండడం అనర్థదాయకమని అంటున్నది. "ఆడదాని మాట నీళ్ళమూట" అనే సామెత ఆడవాళ్ళ మాటలు నీళ్ళమూటలా నిలవజాలవనీ, వాళ్ళ మాటలు అసత్యాలనీ తెలుపుతున్నది. "ఆడది బొంకితే గోడపెట్టినట్లు, మగవాడు బొంకితే తడిక కట్టినట్లు" అనే సామెత ఆడవాళ్ళు అబద్ధాలాడడంలో మగవాళ్ళకంటే దిట్టలని అంటున్నది. "ముప్పై మూడు జుట్లు కలిసి వుంటాయిగాని, మూడు సిగలు/ కొప్పులు కలసి వుండవు" అనే సామెత ఆడవాళ్ళ మధ్య ఐక్యత అసాధ్యమని ప్రకటిస్తున్నది. "ఆడదాని నోట్లో నువ్వు గింజ నానదు" అనే సామెత స్త్రీలు రహస్యాలను గుప్తంగా ఉంచలేరని అంటున్నది. "ఆడదాని బుద్ధి అపర బుద్ధి", "ఆడదాని మాట ఆపదకు మూలం" అనే సామెతలు ఆడవాళ్ళ మాటలు, వాళ్ళ తెలితేటలు అన్నీ ఆపదలు కొనితెస్తాయని అంటున్నాయి. ఈ సామెతలన్నీ శాస్త్రీయంగా నిరూపించలేనివి. పురుష ధృక్కోణంలోంచి సృష్టింపబడినవి. "ఆడదాన్ని నోరు పెట్టుకొని బతకమన్నారు" అనే సామెత ఆడవాళ్ళు గయ్యాళులని నిందిస్తున్నది. "ఇంటిని చూసి ఇల్లాలును చూడమన్నట్లు" అనే సామెత, "ఇల్లాలి సంగతి ఇంటి గోడలే చెపుతాయి" అనే సామెతలు ఇంటిని చక్కదిద్దే బాధ్యత స్త్రీలదేనని చెప్తున్నాయి. "ఆడది తిరిగి చెడితే, మగాడు తిరగక చెడతాడు" అనే సామెత ఆడవాళ్ళు ఇంటికి పరిమితం కావాలని చెప్తున్నది. "హద్దులో ఉంటే ఆడిది, (హద్దులో) లేకపోతే గాడిది", "అంచులేని గిన్నె అదుపులేని పెళ్ళాం" అనే సామెతలు ఆడవాళ్ళు హద్దుల్లోనే ఉండాలని చెప్తున్నాయి.

**అర్థాల్లో పురుషాధిపత్యం...**

ఒకే పదానికి స్త్రీల విషయంలో ఒక అర్థమూ, పురుషుల విషయంలో మరో అర్థమూ రావడం కొన్ని సందర్భాల్లో జరుగుతుంది. ఉదా హరణకు, 'ఆమె నిప్పులాంటిది' అనే వాక్యంలో నిప్పు అనే పదానికి ఆమె పతివ్రత అనీ, ఎలాంటి అక్రమ సంబంధాలు లేనిదనీ అర్థం. 'ఆయన నిప్పులాంటి వాడు' అనే వాక్యంలో నిప్పు అనే పదానికి నిజాయితీపరుడు అనీ, అవినీతికి పాల్పడని వ్యక్తి అని అర్థం. "శీలం" అనే మాటకు స్త్రీల విషయంలో ఒక అర్థమూ, పురుషుల విషయంలో మరొక అర్థమూ వాడుకలో ఉన్నాయి. శీలం అంటే పురుషుల విషయంలో నడత, నడవడి అనీ, స్త్రీల విషయంలో "మానం" అనీ అర్థాలున్నాయి. అందుకే "మానభంగం" అనే పదం "రేప్" అనే అర్థంలో వాడుకలోకి వచ్చింది. "మనిషి" అంటే స్త్రీ కావచ్చు, పురుషుడు కావచ్చు. ఇద్దరూ మనుషులే. కాని, "మనిషి" అనగానే అందరికీ మగవాడే గుర్తుకొస్తాడు. అదే "పని మనిషి" అనగానే స్త్రీనే గుర్తొస్తుంది. పురుషుడు గుర్తుకురాడు. మనిషి అంటే మగవాడే గుర్తుకు వస్తాడు కాబట్టే స్త్రీని "ఆడ మనిషి" అంటారు. అలాగే, "వ్యక్తి" అనగానే పురుషుడే గుర్తుకొస్తాడుగాని స్త్రీ గుర్తుకురాదు. అందుకే "ఒక వ్యక్తి వచ్చాడు" అంటాంగాని, "ఒక వ్యక్తి వచ్చింది" అని అనం. పోలీసు, నర్సు, టీచరు లాంటి ఇంగ్లీషు పదాలు తెలుగులో బాగా కలిసిపోయాయి. పోలీసు అనగానే మనకు మగపోలీసే గుర్తుకువస్తాడు తప్ప ఆడపోలీసులు గుర్తుకురారు. అలాగే, నర్సు అనగానే మహిళా నర్సులే గుర్తుకువస్తారు తప్ప మగ నర్సులు గుర్తుకురారు. "టీచర్" అంటే ఆడటీచర్ కావచ్చు, మగ టీచర్ కావచ్చు. కాని తెలుగులో "టీచర్" అనే పదం ఆడటీచర్లకే పరిమితమైంది. మగటీచర్లను "సార్" అంటారు. (క్లాసులో మగటీచర్ హాజరు తీసుకునేటప్పుడు ఏ విద్యార్థి అయినా పొరపాటున "ఎస్ టీచర్" అంటే విద్యార్థులు అందరూ గొల్లున నవ్వుతారు.) అంటే పోలీసు వృత్తి మగవాళ్ళకు పరిమితం. నర్సు, టీచరు లాంటి వృత్తులకే ఆడవాళ్ళు పరిమితం అనే అర్థం ధ్వనిస్తున్నది.

**వ్యాకరణాంశాల్లో పురుషాధిపత్యం....**

తెలుగు భాషలో లింగవిభాగం అర్థాన్నిబట్టి ఉంటుంది. ఏక వచనంలో మహత్, అమహత్ లింగ విభాగం బహువచనంలో మనుష్య మనుష్యేతర లింగ విభాగం ఉంటుంది. అంటే ఏకవచనంలో పురుషులూ, పురుష దేవతలూ మహత్తులనే (మహత్తు అనే పదానికి గొప్పది అని అర్థం.) ఒక వర్గంగా, పశుపక్ష్యాదులు, జడపదార్థాలతోపాటు స్త్రీలూ అమహత్తులనే (అమహత్తు అనే పదానికి గొప్పది కానిది అని అర్థం. అంటే స్త్రీలు గొప్పవారు కాదని అర్థం) మరో వర్గంగా చెప్తారు. బహువచనంలో స్త్రీలూ, పురుషులూ ఒక వర్గంగా, జంతువులూ, పక్షులూ, ఇతర ప్రాణులూ మరో వర్గంగా చెప్పబడతాయి. ఏకవచనంలో స్త్రీలను జంతువులతోనూ, పక్షులతోనూ కలపడం పురుషాధిపత్యమే. తెలుగులోని అది, ఇది అనే సర్వనామాలు పశు వులు, పక్షులు, జడపదార్థాలతో పాటు స్త్రీలను కూడా సూచిస్తాయి. 'వెళ్ళింది', 'వచ్చింది' లాంటి క్రియలను పశుపక్ష్యాదులు, జడపదార్థాలతో పాటు స్త్రీలకు కూడా వాడడం జరుగుతుంది. ఒక పెండ్లి పత్రికలోని "మా కనిష్ఠ పుత్రుడు చి. పెబ్బేటి మల్లికార్జున్‌కు, చి.ల.సౌ. మహేశ్వరిని ఇచ్చి వివాహము జరుపుటకు నిర్ణయింపబడినది" అనే వాక్యంలో పెండ్లి కూతురిని ఒక వస్తువుగా భావించి పెండ్లి కుమారునికి ఇస్తున్నట్లుగా ఉన్నది. (పెండ్లి కుమార్తెవారు అచ్చువేయించే పత్రికలో కూడా ఈ వాక్యం సాధారణంగా ఇలాగే ఉంటుంది) కనీసం పెళ్లికూతురు తరపున వారు అచ్చేయించిన పత్రికలోనైనా "మా ఏకైక కుమార్తె మహేశ్వరికి ఫలానా వారి కుమారుడు మల్లికార్జున్ను ఇచ్చి వివాహం జరుపుటకు నిర్ణయించబడినది" అని ఉండదు. ఈ వాక్యంలో "మల్లికార్జున్ వివాహం మహేశ్వరితో" అని ఉన్నట్లయితే వధూవరులిద్దరికీ సమప్రాధాన్యం ఉండేది. లేదా "మా ప్రథమ పుత్రుడు మల్లికార్జున్, ఫలానా వారి కుమార్తె మహేశ్వరిల వివాహం" ఫలానా రోజు జరుగుతుంది" అని రాసినా వధూ వరులిద్దరికీ సమప్రాధాన్యం వుంటుంది.

**ముగింపు:** స్త్రీలను అవమానించేందుకూ, నియంత్రించేందుకూ ఉపయోగపడే ఈ పదాలూ, నుడికారాలూ, సామెతలూ పురుషాధిపత్య భావజాలంలోనుంచి వచ్చినవే. వీటిని మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

డా.బాణాల భుజంగరెడ్డి
అసోసియేట్ ప్రొఫెసర్
తెలుగుశాఖ,
హైదరాబాద్ విశ్వవిద్యాలయం
హైదరాబాద్ - 500046
సెల్: 72178 72141



# పోలీసు ఉద్యోగంలో అనేక సవాళ్లు

**రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు**

**పదవీ విరమణ పొందిన అధికారులకు ఘనంగా వీడ్కోలు**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్31,(నినాదం):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ శుక్రవారం అయిదుగురు సబ్ ఇన్స్పెక్టర్లు పదవి విరమణ పొందారు. మహిపాల్ రెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్ పీఎస్, రవీంద్ర రెడ్డి, పోలీస్ కంట్రోల్ రూమ్, లాలయ్య, పోలీస్ కంట్రోల్ రూమ్, రాజేశ్వర్, హయత్ నగర్ పీఎస్ ఆనంద్ నాయక్, యాదగిరిగుట్ట పీఎస్ లను సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్ రాచకొండ పోలీస్ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, సీసీఆర్బీ ఏసిపి రమేష్, సి ఏ ఓ అడ్మిన్ పుష్పరాజ్, ఎ ఎ ఓ అశోక్ రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కో ఆపరేటివ్ డైరెక్టర్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే



**అల్వాల్, అక్టోబర్ 31 (నినాదం):** అల్వాల్ పరిధిలోని సరస్వతి నగర్ కాలనీ, లోతుకుంట చెందిన తేరాల ఆనంద్ తల్లి గారైన కీ.శే. శ్రీమతి తేరాల వెంకటమ్మ దశదిన కర్మ (పెద్దకర్మ) కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కీ.శే. తేరాల వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తేరాల ఆనంద్,కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, ఢిల్లీ పరమేష్, శరణగిరి, సురేష్, యాదగిరి, వీరేశం, ప్రభాకర్ గౌడ్, రమేష్, మహిళలు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలతో సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి

**కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపెట్ కె.వి.ఆర్ వ్యాలీ లోని రోడ్ నెం. 8 లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి పరిస్థితిని వివరించారు. ప్రజల సమ్యసపై స్పందించి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయించారు. శుక్రవారం మంజూరైన సిసి రోడ్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేస్తున్న సిసి రోడ్లను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పద్మారావు, మనోజ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గురువారెడ్డి, ఏ సురేష్ చంద్ర, జె .ధర్మా రావు, హరి వర్ధన్ రావు, శ్రీదేవి, రమాదేవి, జ్యోతి, విజయ్ చంద్ర, సందీప్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, ఎన్ఎంసీ జనరల్ కొలన్ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి



**అల్వాల్, అక్టోబర్ 31(నినాదం):** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మల్కాజ్గిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు విచ్చేసివిగ్రహానికిపూలమాలవేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ బి కె శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు డివిజన్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం



**మహేశ్వరం, అక్టోబర్ 31 (నినాదం):** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయుచున్న వి.నవీన్ యాదవ్ కు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షులు వి. హనుమా నాయక్, కల్వకుర్తి శాసనసభ్యులు కాసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం జరుగుతున్నది అందులో భాగంగా పలు కాలనీలో (229) బూతులో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విరివిగా ప్రచారం చేయడం జరిగింది.

# ఉపాధ్యాయుని దాష్టికం.. పారిపోయిన విద్యార్థులు

**వికారాబాద్‌లో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఘటన**



**వికారాబాద్, అక్టోబర్ 31(నినాదం):** వికారాబాద్ పట్టణంలో మానవత్వాన్ని మరచిన ఉపాధ్యాయుడు చిన్న పిల్లని చూడకుండా విద్యార్థులను రాడుతో కొట్టడంతో భయానికి గురైన ఇద్దరు విద్యార్థులు పాఠశాల నుండి పారిపోయిన ఘటన శుక్రవారం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ శివారెడ్డిపేట్ సమీపంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న ఎనిమిది మంది విద్యార్థులు బుధవారం రాత్రి డార్మెటరీలో ఆడుకుంటుండగా, పీఈటీ అన్వర్ ఖాన్ వారిపై రాడుతో దాడి చేశాడు. ఈ ఘటనలో జీవన్ అనే విద్యార్థితో పాటు మరో విద్యార్థి గురువారం ఉదయం భయంతో పాఠశాల నుంచి పారిపోయారు. విద్యార్థులు స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద తిరుగుతుండగా పాఠశాల నర్స్ జమున గుర్తించి వారిని తిరిగి పాఠశాలకు తీసుకువచ్చింది. అప్పటి వరకు విద్యార్థులు లేరని ఉపాధ్యాయులు గమనించకపోవడం ఆశ్చర్యకరం. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి, కొట్టిన విషయాన్ని పక్కనబెట్టి మళ్లీ పారిపోతే పాఠశాల బాధ్యత కాదని హామీ పత్రం రాయించుకొన్న పాఠశాల యాజమాన్యం తీరుపై అసహనం వ్యక్తమవుతోంది. తల్లిదండ్రులు ప్రశ్నించడంతో వైస్ ప్రిన్సిపల్ రాజేందర్, నర్స్ జమున సంఘటనను కప్పిపుచ్చే ప్రయత్నం చేయగా, సెక్యూరిటీ గార్డ్ జహంగీర్ తల్లిదండ్రులతో దురుసుగా మాట్లాడినట్లు సమాచారం. ప్రిన్సిపల్ ప్రకాష్ సోమవారం మాట్లాడుదాం అంటూ ఘటనను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసినట్లు తల్లిదండ్రులు తెలిపారు. విద్యార్థి సంఘ నాయకులు, తల్లిదండ్రులు పీఈటీ అన్వర్ ఖాన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, అలసత్వం ప్రదర్శించిన వార్డెన్ ఖదీర్, సెక్యూరిటీ గార్డ్ జహంగీర్‌పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పోలీసుల ఆధ్వర్యంలో టు కె రన్ మారథాన్





**రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా..**

**జవహర్ నగర్, అక్టోబర్ 31 (నినాదం):** రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా జవహర్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా రన్ ఫర్ యూనిటీ, భారత దేశ ఉక్కు మనిషి అఖండ భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యత దినోత్సవం) లో భాగంగా మారతాన్ రన్ ఫర్ యూనిటీని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ పోలీసులు, హఠయోగ ఆశ్రమ సభ్యులు, స్కూల్ విద్యార్థులు హుషారుగా పాల్గొన్నారు. ఈ మేరకు జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదయ్య ఆధ్వర్యంలో 2కే రన్ మారథాన్ శుక్రవారం దమ్మైగూడ సర్కిల్ నుండి సాకేత్ టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య మాట్లాడుతూ యూనిటీ ఫర్ నేషన్ లో భాగంగా భారతదేశ ప్రజలందరి ఐక్యతకు నిదర్శనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని భారత దేశం ముందుకు సాగుతుందని, ఆయన ఆశయానికి అనుగుణంగా దేశం సర్వతో ముఖాభివృద్ధిని సాధిస్తుందని తెలిపారు. భారత జాతీయ ఏకీకరణలో సర్దార్ పటేల్ కృషిని స్ఫూర్తిగా తీసుకొని దేశ సమైక్యత సమగ్రత భద్రతకు కట్టుబడి ఉన్నామని, ఈ రన్ ఫర్ యూనిటీలో ప్రజలు, హటయోగ సభ్యులు ,స్కూల్ పిల్లలు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సిఆర్పిఎఫ్ క్యాంపస్ లో డిఐజిపి నీలరాజ్ ఆధ్వర్యంలో మారథాన్ ప్రారంభించగా కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు ఇద్రిస్ అలీ, రాము, లక్ష్మణ్, వేణుమాధవ్, మమత, మౌనిక, డిఐ శ్రీనివాస్, పోలీసులు, హఠాయోగ ఆశ్రమ సభ్యులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.




## కోటి దీపోత్సవ వేడుకలకు ప్రత్యేక బస్సులు

**జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులు**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31 (నినాదం):** హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో నవంబర్ 1 నుండి 13వ తేదీ వరకు జరగనున్న కోటి దీపోత్సవ వేడుకలకు భక్తుల సౌకర్యార్థం జీడిమెట్ల ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు ప్రకటన ద్వారా తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవ వేడుకలకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యమును సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ సూచించారు. గండి మైసమ్మ నుండి బయలుదేరే బస్సులు వయా బాలనగర్ సికింద్రాబాద్ మీదుగా ఎన్టీఆర్ స్టేడియం కు చేరుకుంటాయన్నారు. ఎన్టీఆర్ స్టేడియం కు గండి మైసమ్మ నుండి బస్సులు బయలుదేరుతాయని సాయంత్రం 4గంటలకు, 4-30 30 నిమిషాలకు,5గంటలకు,5-30 నిమిషాలకు ఎన్టీఆర్ స్టేడియం కు బస్సులు బయలుదేరి వెళ్తాయన్నారు. కోటి దీపోత్సవ వేడుకలు అనంతరం రాత్రి ఎన్టీఆర్ స్టేడియం నుండి 9 గంటలకు,9-30 నిమిషాలకు,10 గంటలకు,10-30 నిమిషాలకు బస్సులు గండి మైసమ్మ వరకు బయలుదేరి వస్తాయని డిఎం ఆంజనేయులు వివరించారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు

**శుభప్రద్ పటేల్**



**వికారాబాద్, అక్టోబర్ 31(నినాదం):** ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలన గాడికి వదిలి అక్రమ కేసులు పెడుతుందని మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌పై సిబిఐ విచారణ ఆదేశించడంతో ఇందుకు నిరసనగా వికారాబాద్ లో శుక్రవారం ఆందోళన నిర్వహించిన సందర్భంగా కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసు పెట్టడం జరిగిందని చెప్పారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరయ్యారైనట్లు చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. ఎన్ని కేసులు పెట్టిన అన్ని ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతుంటామని శుభప్రద పటేల్ తెలిపారు.

## వాడవాడలా ఇందిరాగాంధీ వర్ధంతి



**అల్వాల్, అక్టోబర్ 31 (నినాదం):** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఓల్డ్ ఆల్వాల్ ఐజి స్టార్ట్ చౌరస్తా దగ్గర ఇందిరాగాంధీ విగ్రహం కు పూలమాలయసి ఘనంగా నివాళు లర్పించారు. ఆమెదేశానికి చేసిన సేవలను స్మరించుకుంటారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా ఈ వేడుకలను నిర్వహిస్తారు.మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, రాజసింహారెడ్డి, ,సి.ఎల్ యాదగిరి, సూర్య కిరణ్, శ్రీనివాసు గౌడ్ ఉదయ్, సాయిరాం గౌడ్, దేవేందర్, వెంకటేష్ గౌడ్, శశికళ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**ఏఐటియుసి కార్యవర్గ సభ్యులు రవిచంద్రన్**



**అల్వాల్, అక్టోబర్ 31(నినాదం):** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండ కట్టాలని ఏఐటి యుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్సిపల్ సంఘం రాష్ట్రఅధ్యక్షులు కే రవిచంద్రన్. ఏఐటియుసి 106వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని అల్వాల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ఎదుట ఏఐటిసి పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే రవిచంద్రన్. కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాన్ని కార్మిక పోరాటాల ద్వారా ఎండ కట్టాలని మన పూర్వీకులు విధంగా పోరాడి తీసుకొచ్చిన 44 కార్మిక చట్టాల్ని నాలుగుకోడ్లు గా చిత్రీకరిస్తున్న ప్రభుత్వం తక్షణమే ఉపసమరించుకోవాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబానికి 25 లక్షలు ఇవ్వాలని చెప్పి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని రెగ్యులర్ కార్మికులుగా పనిచేసిన కార్మికులను నేటికీ పర్మనెంట్ చేయలేదని వారిని తక్షణమే పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వీరికి రావాల్సిన సిపిఎస్ బకాయిలు పిఎఫ్ పెన్షన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితరులు తక్షణమే ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షత వహించిన ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి జి మహేందర్ అల్వాల్ సర్కిల్ అధ్యక్షుడు సయ్యద్ కౌసర్ ,ప్రధాన కార్యదర్శి బి.ఐ. శ్రీనివాస్, అల్వాల్ మండల పార్టీ కార్యదర్శి ఏ. బాబు, ఏఐటిసి ఉపాధ్యక్షులు రమేష్ సింగ్, మున్సిపల్ సంఘం మున్సిపల్ ఉప ప్రధాన కార్యదర్శి బి నరేందర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి జంగయ్య, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు డిఎం శేఖర్ పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు సమగ్రతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్




**వికారాబాద్, అక్టోబర్ 31(నినాదం):** దేశ సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతిక్ జైన్ ఐ ఏ ఎస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి ఎస్పీ జండా ఊపి 2కె రన్ ను ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని అన్నారు. యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ భారత దేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం మనందరి అదృష్టమని కొనియాడారు. ఈ రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాలు దేశ ఐక్యత, సమగ్రత సందేశాన్ని ప్రజల్లోకి బలంగాతీసుకువెళ్తాయన్నారు. స్వాతంత్ర్యం అనంతరం సర్దార్ పటేల్ ఎంతో దార్శనికత, సంకల్పంతో సుమారు 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, భారతదేశాన్ని ఏకీకృతం చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన కృషి వల్లే నేడు మనం సమైక్య భారతాన్ని చూడగలుగుతున్నామని చెప్పారు. యువతరం ఆయన ఆశయాలను, దేశ సమగ్రత కోసం ఆయన పడిన తపనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశాభివృద్ధిలో పాలుపంచుకుంటూ, అన్ని ప్రాంతాల ప్రజలతో సమైక్యత, సోదరభావాన్ని పెంపొందించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్,డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, ఏఆర్ డిఎస్పి వీరేష్,వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, ఆర్ఐ డేవిడ్, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐలు , సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ చేసిన కృషి స్ఫూర్తిదాయకం

**రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** సమైక్య భారతదేశ నిర్మాణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి స్ఫూర్తిదాయకమని, ఆయన సేవలు మరువలేనివని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు శివ సింగ్,రాకేష్ వసంత్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఓయూ కాలనీలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తదనంతరం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు, బ్రిటిష్ వారు మన దేశాన్ని విభజించి పాలించే సమయంలో దేశంలో ని 565 సంస్థానాలను ఏకతాటిపైకి తెచ్చిన ధీశాలి, మహానాయకుడనీ అన్నారు. అలాగే మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత కూడా నిజాం నవాబులు హైదరాబాద్ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ పాలిస్తున్న సమయంలో పటేల్ నేతృత్వంలో 1948లో స్వాతంత్రం తెచ్చిన మహనీయుడని కొనియాడారు. క్లిష్ట సమయాల్లో కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో, ధైర్యంగా ఎదుర్కోవడంలో మన భావితరాలకు స్ఫూర్తి అని అన్నారు. ఇదే స్ఫూర్తితో ఈ ఉపన్నికల్లో అందరూ ఒక్కటై కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి ఐక్యతను చాటుకుంటూ మార్పుకు నాంది పలకాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వామి గౌడ్, వరలక్ష్మి, చంద్రకళ, నాగరాజు సుమలత, స్వామి, సంజీవ్, నరేందర్ యాదవ్, నిఖిల్, రాజు, దుర్గారావు, లక్ష్మణ్, గణేష్, శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

**పటేల్ జయంతి సందర్భంగా**

# ‘రన్ ఫర్ యూనిటీ’



**మహేశ్వరం, అక్టోబర్ 31 (నినాదం):** భారత దేశ ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా ఈరోజు ఉదయం కందుకూర్ ఎక్స్ రోడ్డు వద్ద కందుకూర్ పోలీసుల ఆధ్వర్యంలో “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కందుకూర్ సీఐ సీతారాం, ఎస్ఐ లు పరమేశ్, మహేందర్, పోలీస్ సిబ్బంది, అలాగే విద్యమయి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బాలరాజు, విద్యార్థులు, విద్యార్థినులు, యువత మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కందుకూర్ ఎక్స్ రోడ్డు నుండి కందుకూర్ గ్రామం వరకు సుమారు 2 కిలోమీటర్ల “రన్ ఫర్ యూనిటీ” నిర్వహించబడింది. పాల్గొన్న వారు దేశ ఐక్యత, సమైక్యతా భావాన్ని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా సీఐ సీతారాం మాట్లాడుతూ, “సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం యువతలో దేశభక్తి, ఐక్యతా స్ఫూర్తి నింపే ప్రయత్నం” అని పేర్కొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ సేవలు చిరస్మరణీయం

**పర్యావరణ ప్రేమికులు సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31 (నినాదం):** భారతదేశ ఉక్కుమనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పర్యావరణ ప్రేమికులు సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం సూరారం చౌరస్తాలో నార్త్ సిటీ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అప్పటి నైజాం పాలనలో హైదరాబాదును విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ క్రీడా ఉపాధ్యాయులు రమేష్ నాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్31,(నినాదం):** మాజీ దేశ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు. నేరేడ్మెట్ క్రాస్ రోడ్‌లోని ఆమె విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎస్సార్ ప్రసాద్ ఇందిరా చంద్రశేఖర్ పి చంద్రశేఖర్ చిర్రా రాజలింగం పి యాది ప్రవీణ్ జాన్సన్ రాఘవన్ ప్రభ చెన్నారెడ్డి మోహన్ నర్సింగ్ రావు చార్లీ యాప్రాల్ మహేష్ కృష్ణ రాజేష్ సప్తగిరి కాలనీ కృష్ణ అజయ్ పాస్టర్ రాజు మనోజ్ డిమ్మి మహిళా నాయకురాలు సుధా నాయుడు మల్లిక కవిత సుధా లక్ష్మి విజయలక్ష్మి కోటేశ్వరి శ్రీలత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ ఆవరణలో టు కె రన్



**పటాన్ చెరు, అక్టోబర్. 31(నినాదం):** అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్క్ ఆవరణలో అమీన్పూర్ పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించి రాష్ట్రీయ ఏక్తా దివస్‌లో భాగంగా టూ కె రన్ కార్యక్రమాన్ని అమీన్పూర్ మండలం సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్క్ ఎగ్జిట్ ఫోర్ వద్ద అమీన్పూర్ పోలీస్ లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని పటాన్చెరు డిఎస్ పి ప్రభాకర్ ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక ఐక్యమత్యానికి ప్రతీకగా యువకులు విద్యార్థులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సీఐ నరేష్, మాజీ కౌన్సిలర్లు ఏనుగు కవిత శ్రీనివాస్ రెడ్డి, నవనీత జగదీష్, బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు, బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు దేవదానం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని కొనసాగించాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**

**ఐకమత్యంతో దేశాభివృద్ధికి భాగస్వాములు కావాలి**

**ఎస్పీ రావుల గిరిధర్ పిలుపు**





**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 31 (నినాదం):** స్వతంత్ర భారత దేశంలో 562 సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత దేశ నిర్మాణంలో కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు. యువత కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు. మాజీ ఉప ప్రధాని, భారత దేశ హోం శాఖ మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, అమర వీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం వనపర్తి పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి ఆర్డీఓ కార్యాలయ చౌరస్తా నుంచి పాలిటెక్నిక్ మైదానం వరకు సాగిన సమైక్యత దినోత్సవం 2కిలో మీటర్ల పరుగును జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా అటవీ శాఖ అధికారి కె. అరవింద్ ప్రసాద్ రెడ్డి జెండా ఊపి రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటికి అనేక సంస్థానాలలో రాజులు స్వయం పాలన కొనసాగిస్తున్నారని, అందులో హైదరాబాద్ సంస్థానం సైతం ఒకటని గుర్తు చేశారు. భారత దేశం 4 ట్రిలియన్ డాలర్ల జిడిపి సాధించి అభివృద్ధి పథంలో కొనసాగుతుందని, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 2 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధించేందుకు కృషి చేస్తుందన్నారు. యువత భిన్నత్వంలో ఏకత్వం సాధించి దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. యువత ఎక్కడ ఉన్నా ఏ దేశంలో ఉన్న దేశానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ భారత దేశానికి హోం శాఖ మంత్రి గా పని చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 562 సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసి ఐక్యత సాధించారని గుర్తు చేశారు. ప్రజలు ఎవరికి వారు ప్రత్యేకం కాదని, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఐక్యతతో ఉండి విజయం సాధించాలని, ఐక్యత లేకుండా విజయాన్ని సాధించలేమని చెప్పారు. ఆస్ట్రేలియా తో భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన చిరస్మరణీయమైన విజయాన్ని ఉదహరించారు. ఐక్యత వల్ల మాత్రమే విజయం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు సామాజిక బాధ్యతలు గుర్తెరగాలని, పారిశుధ్యం, పచ్చదనం విషయంలో తమ వంతు బాధ్యత వహించాలని సూచించారు. అనంతరం 2కె రన్ విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్, ఎస్పీ అభినందనలు తెలిపారు. అడిషనల్ ఎస్పీ ఎ.ఆర్.వీరారెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వర రావు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, క్రీడాకారులు, విద్యార్థులు, యువత రన్ లో పాల్గొన్నారు.

## ఆసుపత్రులు స్కానింగ్ సెంటర్లు యాక్టుకు లోబడి ఉండాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 31 (నినాదం):** ప్రైవేట్ ఆసుపత్రులు, పరీక్ష కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ –2010కు లోబడి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో ప్రయివేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. 2 ఆసుపత్రులు, 4 క్లినిక్ లు, 2 డయాగ్నొస్టిక్ సెంటర్ లు దరఖాస్తు చేసుకోగా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ పరిశీలన చేసింది. రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకున్న సృష్టి హాస్పిటల్ వనపర్తి, మహాలక్ష్మి పాలీ క్లినిక్ వనపర్తి లకు ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్న రాజు పాలీ క్లినిక్, రమేష్ పాలీ క్లినిక్ లకు కమిటీ ఆమోదం తెలిపింది. శ్రీవాసవి ఆయుర్వేద క్లినిక్, శ్రీనివాస డయాగ్నోస్టిక్, ఓంకార్ డయాగ్నోస్టిక్, పల్స్ ఆసుపత్రికి సంబంధించి బయో మెడికల్ వేస్టేజ్ ధృవీకరణ పత్రం గడువు సమీపిస్తున్న నేపథ్యంలో పెండింగ్ లో పెట్టింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులు నిబంధనలకు తూచ తప్పకుండ పాటించాలని, సకాలంలో రెన్యువల్ కు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రులు, క్లినిక్ లలో రేట్ ఛార్ట్స్ తప్పక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీనివాసులు, డిఎస్పీ ఉమా మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు పంపించాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 31 (నినాదం):** వర్షాలు తగ్గినందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ఆరబెట్టుకుని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు .శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, అనుముల (హలియా) మండలం, రామడుగు లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం కుప్పలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం వర్షం తగ్గినందున ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని, 17% తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు, మూడు రోజుల తర్వాత తిరిగి వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున త్వరితగతిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ఉన్నారు.

## సమైక్య భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్




**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 31 ( నినాదం) :** సమైక్య భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వెంకటేశులు అన్నారు. శుక్రవారం సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం లో భాగంగా కళాశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక ప్రజాస్వామ్య భారతదేశానికి పునాదులు వేయడానికి అవిశ్రాంత కృషి చేశారని కొనియాడారు. దేశ సమైక్యత కోసం దృఢంగా నిలబడిన ఆయన గొప్పతనాన్ని దేశ ప్రజలు మర్చిపోలేరని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, అధ్యాపకులు ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశపు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

**భూపాలపల్లిలో రన్ ఫర్ యూనిటీ**

**కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరె**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 31, (నినాదం):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమైనదని అన్నారు. ఆయన ఆలోచనలు స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని, రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతి ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని సూచించారు. భారతదేశ ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి జాతి ఐక్యతకు పునరాంకితం అవడం ద్వారానే స్వాతంత్ర సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని వివరించారు.

**భారతదేశపు ఉక్కుమనిషి**




సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశపు ఉక్కుమనిషి అని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవం గా జరుపుకోవడం మనందరికీ గౌరవమని ఆయన దార్శికతతో, సంకల్పంతో సుమారు 565 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ ఐక్యతకు పునాదిగా నిలిచారని తెలిపారు. యువతరం ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని సమైక్యత భావాన్ని పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐ లు, ఆర్ఐలు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువతి యువకులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకునేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుంది

**భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 31, (నినాదం):** తుఫాన్ కారణంగా తడిసిన ధాన్యం కొనుగోలు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం టేకుమట్ల మండలం కుందనపల్లిలో తుఫాన్ ప్రభావం వల్ల దెబ్బతిన్న పంట పొలాలు తడిసిన ధాన్యాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని స్పష్టం చేశారు. తడిసిన ధాన్యం పారా బాయిల్డ్ మిల్లులకు తరలిస్తామని అన్నారు. దెబ్బతిన్న పంటలపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ నివేదిక సమీకరించాలని ఆదేశించారు. ఆ నివేదికలను పరిహారం చెల్లింపుకై రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని వివరించారు. కుందనపల్లిలో రైతుల సౌకర్యార్థం ఐకెపి ద్వారా శాశ్వత ధాన్యం కొలిగాను కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని, తుఫాన్ వల్ల వాగులు వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కుందన పల్లి వాగును దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. ప్రజల భద్రతకు సంబంధించి అధికారులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణి పలువురు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

**రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా**



**మిర్యాలగూడ అక్టోబర్ 31( నినాదం):** అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి లసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యం లో శుక్రవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. నేలకొరిగిన గింజలు రాలిపోయిన వరి పేరతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా తుఫాను కారణంగా లక్షలాది ఎకరాలు పంట నష్టం వాటిలిందని నల్గొండ జిల్లాలో సుమారు లక్ష ఎకరాలకు పైగా పంటలు నీటిపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం అంతా కాదని ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకుండా జూబ్లీహిల్స్ ఎన్నికలపై దృష్టి పెట్టడం సరైనది కాదన్నారు. ప్రకృతి వైపరీత్యాల పంటలు నష్టపోతే పంటల బీమా పథకం కింద రైతులకు ఆదుకోవాల్సి ఉంటుందని కానీ ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని అమలు చేయడం లేదని ఆరోపిచారు దాని ఫలితంగా ప్రకృతి వల్ల పంటల దెబ్బతింటే రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంట నష్టపోయిన వివరాలను సేకరించి రైతులకు ఎకరానికి 30 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకాన్ని అమలు చేసి ఆపదలో రైతులను ఆదుకోవాలని అన్నారు. ఐకెపీ కేంద్రాలలో తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వాలు రైతులకు అండగా నిలవాలని ఆ విధంగా ప్రకటన చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని డి ఏ ఓ శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు, బావాండ్ల పాండు, జిల్లా నాయకులు వినోద్ నాయక్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, నాయకులు పాల్వాయి రాంరెడ్డి, గోవింద్ రెడ్డి, గాయం వీరా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, దయానంద్, అరుణ, కోటి రెడ్డి, చౌగాని వెంకన్న, కృష్ణయ్య, రామకృష్ణ, సూర్యం,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం



**కోదాడ(నినాదం):** అనంతగిరి మండలం వెంకట్రామపురం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త సూదుల రామస్వామి అకాల మరణం చెందారు. రామస్వామి పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అంజి యాదవ్ సోదరుడు వెంకటేష్ బాబు చేతుల మీదగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు నగదను అందజేశారు. రామస్వామి మృతి బాధాకరమని, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అంజి యాదవ్ అండగా ఉంటారని వెంకటేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, కట్టుకోజు నాగేంద్ర చారి, నాయకులు లింగారెడ్డి, పోతునూరు లింగయ్య, కంటూ వీరబాబు, బిజీగా రాంబాబు, సూదుల కరుణాకర్, కొరివి వీరబాబు ఉన్నారు.

# దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్

**కోదాడలో ఘనంగా రన్ ఫర్ యూనిట్ కార్యక్రమం**

**కోదాడ (నినాదం):** జాతీయ సమైక్యతకు పాటుపడిన మహోన్నత వ్యక్తి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని సూర్యా పేట అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణ పోలీసుల ఆధ్వర్యం లో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నీ ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత లో జాతీయ భావాలు, దేశ భక్తి నీ పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు బలమైన స్ఫూర్తినిచ్చారన్నారు. ఆయన ఆలోచనలతోనే దేశ సమగ్రత సాధ్యమైందన్నారు. పటేల్ ఇచ్చిన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. యువత పెడదోవ పట్టకుండా ఉన్నత లక్ష్యాలను సాధించి పటేల్ ఆశయాలను సాధించాలన్నారు. కాగా యువకులు, విద్యార్థులు భారీగా ర్యాలీ లో పాల్గొన్నారు. ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ అనే నినాదాలతో పట్టణం మారు మోగింది. విద్యార్థులు "జై హింద్", "వందే మాతరం" నినాదాలతో పటేల్ స్ఫూర్తిని ప్రతిధ్వనింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, పట్టణ సీఐ శివశంకర్, ఎంఈఓ సలీం షరీఫ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎస్సైలు హనుమాన్ నాయక్, పులి వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# తుఫాన్ ప్రభావంతో రైతులకు తీవ్రమైన నష్టాలు

**పంట నష్టపరిహారం తక్షణం అందించాలి**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి**

**నల్లబెల్లి అక్టోబర్ 31(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మొంతా తుఫాన్ ఉధృతికి పరిధిలోని అనేక గ్రామాల్లో విస్తృతంగా పంటలు నష్టపోయాయి. ముఖ్యంగా మక్కజొన్న, పత్తి, వరి పంటలు పూర్తిగా ధ్వంసమై, రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ఈ నేపథ్యంలో రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం ఆయనతో పాటు సీనియర్ నాయకుడు చెట్టుపెల్లి మురళీధర్, ఇతర బీఆర్ఎస్ నాయకులు మండలంలోని పలు గ్రామాల్లో పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల ఆవేదనను విన్న నష్టాన్ని ప్రత్యక్షంగా గమనించారు. బానోత్ సారంగపాణి మాట్లాడుతూ,మొంతా తుఫాన్ కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రైతులు ఇంతటి నష్టాన్ని భరించే స్థితిలో లేరు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి. పంటల అంచనా ప్రక్రియను వేగవంతం చేసి, విత్తనాలు, ఎరువులు తదితర సాయం కూడా అందించాలి డిమాండ్ చేశారు. అలాగే, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో తుఫాన్ బాధిత రైతులకు పంట నష్టపరిహారం తక్షణమే అందించబడిందని గుర్తుచేశారు. ఇప్పటి ప్రభుత్వం మాత్రం కాలయాపన చేస్తూ రైతులను కష్టాల్లో నెట్టేస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# అంటరానితనం నిర్మూలించడం అందరి బాధ్యత

**డిప్యూటీ కలెక్టర్ నవీన్**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 31, (నినాదం):** అంటరానితనాన్ని నిర్మూలించడం అందరి బాధ్యత అని జయశంకర్ భూపాలపల్లి డిప్యూటీ కలెక్టర్ (శిక్షణ) నవీన్ అన్నారు. భూపాలపల్లి తహసిల్దార్ ఆదేశాల మేరకు పౌరహక్కుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని జంగేడు పరిధిలోని బేడ్డలోని పల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్ష చూపడాన్ని నిర్మూలించడం అందరి బాధ్యత అని, అంటరానితనం సామాజిక రుగ్మతులను పారద్రోలడానికి సమసమాజ స్థాపనకై ప్రతి పౌరుడు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ ఐ రామస్వామి, జిపిఓ లు బండి శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమైక్యతను సాటేందుకే 2రన్

**డీఎస్పీ రాజశేఖర్ రాజు**

**మిర్యాలగూడ, అక్టోబర్ 31,(నినాదం):** ప్రజల్లో ఐకమత్యాన్ని చాటేందుకు ఏక్తా దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ డిఎస్పి కె రాజశేఖర్ రాజు అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పలుచోట్ల 2కె రన్ నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన2కె రన్ ను డిఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో అవంతిపురం లో, వాడపల్లి పోలీసుల ఆధ్వర్యంలో దామరచర్ల మండల కేంద్రంలో 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువత, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో సిఐలు పి ఎన్ డి ప్రసాద్, సోమ నరసయ్య, నాగభూషణరావు, ఎస్సైలు రాంబాబు, లక్ష్మయ్య, సైదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.



# గాలికుంటు వ్యాధి టీకా పశువులకు రక్షణ

**జిల్లా పశు వైద్య సంరక్షణ అధికారి కుమారస్వామి**

**మహదేవపూర్ అక్టోబర్ 31, (నినాదం):** గాలికుంటు వ్యాధి తీగ పశువులకు ఎంతో రక్షణను కల్పిస్తుందని జిల్లా పశు వైద్య మరియు జంతు సంరక్షణ అధికారి డాక్టర్ కుమార్ స్వామి అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నిర్వహిస్తున్న గాలు కొంటి వ్యాధి టీకా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికొంటూ టీకా పశువులను వైరల్ వ్యాధుల నుండి రక్షించడంలో రైతులకు ఆర్థిక నష్టాలను నివారించడంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచడంలో అత్యంత ముఖ్యమైనదిగా ఈ టీకా పనిచేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎఫ్ఎండి రహిత పశుసంవర్ధక వ్యవస్థను ఏర్పాటు చేయడం రైతులకు అవగాహన పెంచడం ద్వారా గ్రామీణ పాల ఉత్పత్తి రంగాన్ని బలోపేత చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మహాదేవపూర్ వెటర్నరీ డాక్టర్ రాజబాబు, తో పాటు గోపాల మిత్రలు, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.



# పంటలను పరిశీలించిన బిజెపి నాయకులు

**మహా ముత్తారం అక్టోబర్ 31, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మా ముత్తారం మండలంలోమోథ తుఫాన్ వల్ల నష్టపోయిన పంట పొలాలను బిజెపి నాయకులు పరిశీలించారు. మండలంలోని స్తంభంపల్లి పిపి, మహా ముత్తారం, మీనాజీపేట గ్రామాలలో మోథ తుఫాన్ వల్ల నష్టపైన వరి, పత్తి చే లను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మంథని మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ మాట్లాడుతూ రైతులకు జరిగిన నష్టానికి పూర్తిస్థాయిలో అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించి వారిని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీని కోరుతున్నామని ఆయన అన్నారు. రైతులను విస్మరిస్తే బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు డాక్టర్ రఫీ, మానేటి శేఖర్, ఉపాధ్యక్షులు పసుల శివ, లింగం మల్ల సదువలి, యువ మోర్చా అధ్యక్షుడు నవీన్, నితిన్, కిషోర్, వంశీ, ఉదయ్ తో పాటు పలువురు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాసేవే లక్ష్యం

## పాతికేళ్లుగా చక్కటి వైద్య సేవలు

### తల్లి ఆశయ సాధనలో తనయుడు శ్రీకాంత్ రాజు

### సిల్వర్ జూబ్లీ పూర్తి చేసుకున్న లలిత దంత వైద్యశాల




తల్లి కోరిక మేరకు ఆమె ఆశయ సాధనలో ముందుకు సాగుతూ.. ప్రజాసేవలో చక్కటి వైద్యుడిగా డాక్టర్ ఏ శ్రీకాంత్ రాజు పాతికేళ్లు పూర్తి చేసుకున్నారు. జమ్మికుంట పట్టణంలో లలిత దంత వైద్యశాలను 2000 సంవత్సరం, నవంబర్ 1 న ప్రారంభించగా, నేటికి సిల్వర్ జూబ్లీ పూర్తి చేసుకుని.. ప్రజాసేవలో ముందుకు సాగుతుండటం విశేషం. జమ్మికుంట తొలి డాక్టర్ ఎర్రంరాజు నరసింహరాజు మనవడిగా తన తాత వారసత్వాన్ని, తల్లిదండ్రుల దీవెనలతో వైద్యుడిగా చక్కటి పేరును శ్రీకాంత్ రాజు సంపాదించుకున్నారు. ఇన్నేళ్ల పాటు జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలకు దంత వైద్యుడిగా చక్కటి సేవలందించిన శ్రీకాంత్ రాజు.. భవిష్యత్ లో మరింతగా ముందుకు సాగాలని, ప్రజా వైద్యుడిగా చక్కటి పేరు గడించాలని పలువురు ఆకాంక్షించారు.

జమ్మికుంట, అక్టోబర్31 (నినాదం) :



**ప్రజాసేవలో ఉన్నత పేరు సంపాదించడమే లక్ష్యం : శ్రీకాంత్ రాజు**

వైద్య సేవల ద్వారా ఉన్నత పేరు సంపాదించడమే తన లక్ష్యం అని డాక్టర్ శ్రీకాంత్ రాజు చెప్పారు. మెరుగైన వైద్య సేవలను ప్రతీ ఒక్కరికీ తక్కువ ఖర్చులో అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంగా తన వంతు గా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రజాసేవలో వైద్యుడిగా మరింత ముందుకు సాగేందుకు ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు.

**నిత్యం అందుబాటులో..**

జమ్మికుంట పట్టణ, మండల, పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేం దుకు లలిత దంత వైద్యశాలలో డాక్టర్ శ్రీకాంత్ రాజు నిత్యం అందుబాటులో ఉంటున్నారు. తండ్రి జగ్గంరాజు తల్లి లలిత ఆశీస్సులతో తాను వైద్యరంగంలో రాణిస్తున్నట్టు డాక్టర్ శ్రీకాంత్ రాజు పేర్కొన్నారు. బీడీఎస్, ఎంఎస్ పట్టా అందుకుని వైద్యుడిగా శ్రీకాంత్ రాజు ప్రజాసేవలో నిత్యం ఉంటున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలం దించడమే ధ్యేయంగా ఆయన ముందుకెళ్తున్నారు.

**చక్కటి దంత వైద్య సేవలు..**

జమ్మికుంట పట్టణంలో లలిత దంత వైద్యశాలలో రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, దంతాల ఎత్తు వంకరలను సరి చేయడం, పండ్లను నీట్ గా క్లీన్ చేయడంతో పాటు కట్టుడు పండ్లు(ఇంప్లాంట్), మరకల తొలగింపు, మచ్చల తొలగింపునకు కాస్మోటిక్ చికిత్సవంటి అన్ని సేవలను అందిస్తున్నారు. సేవే ధ్యేయంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చులో చక్కటి కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్టు డాక్టర్ శ్రీకాంత్ రాజు వెల్లడించారు. లలిత దంత వైద్యశాల పాతికేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి.. ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్టు వివరించారు.



# చిన్న కాళేశ్వరం పై నివేదికలు తయారు చేయండి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో అక్టోబర్ 31, (నినాదం): చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు లో భూములు కోల్పోతున్న, ప్రభావిత గ్రామాల వివరాల నివేదికను వెంటనే సిద్ధం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మెగా కంపెనీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనాల్స్ నిర్మాణానికి మొత్తం ఎంతమంది రైతుల భూములు ప్రభావితమవుతున్నాయి, ఎన్ని ఎకరాల భూమి అవసరం అవుతుంది అనే అంశాలపై ఖచ్చితమైన నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. గతవారం నిర్వహించిన సమీక్షలో ఇచ్చిన సూచనల మేరకు ఈ వారం నాటికి ఎంజాయ్ మెంట్ సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సర్వే వివరాలు ప్రభావిత గ్రామాలు సర్వే నెంబర్లు రైతుల వారీగా భూమి వివరాలు పంటల సాగుపై నివేదికల సిద్ధం చేయాలని ,రైతులకు న్యాయపరమైన పరిహారం అందించే ప్రక్రియ పారదర్శకంగా జరగాలని ఎవరికి అన్యాయం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులతో చర్చలు జరిపి భూసేకరణకు సంబంధించిన సమాచారం స్పష్టంగా వివరించాలని, నియమాలు మరియు పరిహార విధానంపై అవగాహన కల్పించాలని, భూ సేకరణ కారణంగా రెవిన్యూ రికార్డుల్లో వచ్చే మార్పులను ప్రతి మండల స్థాయిలో సమన్వయంతో నమోదు చేయాలని తెలిపారు. కెనాల్ నిర్మాణం ఎటువంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా సాగేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏటీసీ రమేష్, ఇరిగేషన్ ఇంజనీర్లు, మహదేవపూర్, కాటారం, మల్హార్, మహా ముత్తారం మండలాల తహసీల్దారులు మెగా కంపెనీ అధికారులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీది ప్రజాపాలన కాదు..

# ప్రజా విధ్వంస పాలన

### మైనార్టీలను మభ్యపెట్టానికే అజారుద్దీన్ కు మంత్రి పదవి

### ప్రజల హృదయాలలో నిలిచిన నాయకుడు మాగంటి గోపీనాథ్

### మాట.. ముచ్చటలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 31 (నినాదం) : కాంగ్రెస్ పార్టీది ప్రజా పాలన కాదని.. ప్రజా విధ్వంస పాలన అని, పాలనా పరంగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జూబ్లిహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా రహ్మత్ నగర్ అమర్ టీ పయింట్ లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట ముచ్చట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాలలో నిలిచిన నాయకుడు మాగంటి గోపీనాథ్ అని ఆయన అన్నారు. జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో రోజురోజుకు దిగజారుతున్న కాంగ్రెస్ పార్టీ దుస్థితిని కాపాడుకోవటానికి, మైనారిటీలను మభ్యపెట్టడానికి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చారని తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ క్యాబినెట్ విస్తరించడం కాంగ్రెస్ పార్టీ అనైతికతకు నిదర్శనం అని అన్నారు. పాలనలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, పరిశుభ్రత పడకేసింది, బస్తీ దవాఖానలకు సుస్తీ చేసిందని పేర్కొన్నారు. మంచినీటి కొరత ఏర్పడిందని, కరెంట్ కోతలకు దిక్కులేదని, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని దుయ్యబట్టారు. హైడ్రా తీసుకొచ్చి పేదవాళ్ల ఇండ్లను కూల్చి వాళ్ల ఉసురుపోసుకుంటుందని అన్నారు. మాట ముచ్చట కార్యక్రమంలో బాగంగా చాయ్ హోటల్ యాజమాని వాజీద్ తో నిరంజన్ రెడ్డి మాట్లాడారు. వాజీద్ తన ఆవేదన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వ్యాపారాలు కూలిపోయాయని, సామాన్యుని జీవితం దుర్భరంగా మారిందని అన్నారు. మాగంటి గోపీనాథ్ అందుబాటులో ఉండి అభివృద్ధి చేశారని, ఖచ్చితంగా మాగంటి సునీత గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వనపర్తి నియోజకవర్గ నాయకులు మాగంటి సునీత గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని నిరంజన్ రెడ్డి అన్నారు.

# చదువులతో సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 31( నినాదం) : బాగా చదువుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినిలకు సూచించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా ,తిరుమలగిరి సాగర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికం గా తనిఖీ చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను, అదేవిధంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఫేస్ రికగ్నిషన్ అప్ (ఎఫ్ ఆర్ ఎస్) ద్వారా ఆన్లైన్లో అటెండెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రెగ్యులర్ గా పాఠశాలకు హాజరవుతూ సబ్జెక్టు విషయాల పట్ల ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండాలని అన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పారిశుధ్యం ,విద్యార్థినిల ఆరోగ్యం, భోజనం, తదితర అంశాల పట్ల ఏలాంటి సమస్యలు రాకుండా చూడాలని ప్రిన్సిపల్ ను ఆదేశించార. జిల్లా కలెక్టర్ 9 వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో బయో సైన్స్ తోపాటు, వివిధ సబ్జెక్టులు, జనరల్ నాలెడ్జ్ పై ప్రశ్నలు అడిగారు. అంతేకాక పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాగా చదువుకోవడం ద్వారా మంచి స్థానంలో ఉండొచ్చని, అంతేకాక విద్యార్థినిలు ఆర్థికంగా వారి కాళ్ళ పై వారు నిలబడవచ్చని, అప్పుడే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. అనారోగ్యానికి గురి కాకుండా మంచి ఆహారం తీసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత, తదితరులు ఉన్నారు.

NINADAM CINEMA

## కొత్త అనుభూతిని పంచిన బాహుబలి.. ది ఎపిక్




'బాహుబలి' సినిమాల్లో కథ అందరికీ తెలిసిందే. ఈసారి కథ కంటే కూడా మహిష్మతి ప్రపంచాన్ని మరోసారి పెద్ద తెరపై చూడటానికీ, రెండు భాగాలు కలిపి చూసినప్పుడు పాత్రలు పంచే ఆ అనుభూతి ఎలా ఉంటుందో అస్వాదించడానికి వెళతారు ప్రేక్షకులు. అయితే కథ తెలిసినవాళ్లకయినా.. తెలియని వాళ్లకైనా సరే 'బాహుబలి : ది ఎపిక్' ఓ కొత్త సినిమా చూసిన అనుభూతిని పంచుతుంది. అందరినీ మరోసారి మాహిష్మతి ప్రపంచంలో లీనం చేసి, పాత్రలతో కలిసి ప్రయాణం చేయించారు దర్శకుడు రాజమౌళి. అలాగని ఇందులో కొత్త సన్నివేశాలేమీ జోడించలేదు. ఒకట్రెండు డైలాగులు తప్ప అదనంగా ఏమీ ఉండవు. రాజమౌళి తెరపై చూపించిన మాహిష్మతి రాజ్యాన్ని దాని పాలనకు సంబంధించిన రెండు పార్ట్‌లను కలిపి ఒక్కటిగా చూపారు. ఇప్పుడు ఆ రెండు భాగాల్ని కలిపి చూస్తున్నప్పుడు.. ఒకవైపు థ్రిల్ చేసే హీరోయిక్ హై మూమెంట్స్, మరోవైపు కథలోని భావోద్వేగాలు మనసుల్ని కట్టిపడేస్తూ ఎపిక్ అనుభవాన్ని పంచుతుంది. సినిమాని కొత్తగా ఎడిట్ చేసినా.. స్క్రీన్‌ప్లేలో మార్పులేమీ లేవు. తొలి భాగం సినిమాని ప్రథమార్థంలోనూ, రెండో సినిమాని ద్వితీయార్ధంలోనూ చూపించారు. ప్రథమార్థంలో పచ్చబొట్టేసినా పాటతోపాటు, శివుడు, అవంతిక పాత్రల మధ్య లవ్ ట్రాక్‌కి కోత పెట్టారు. ఆ ఎపిసోడ్ కథనంతా రాజమౌళి తన వాయిస్ ఓవర్‌తో చెప్పేశారు. ఆ తర్వాత కీలక సన్నివేశాల్ని చూపిస్తూ కథని వేగంగా చెప్పే ప్రయత్నం కనిపిస్తుంది. ప్రథమార్థంలో యుద్ధం ఎపిసోడ్స్‌నీ కొంచెం కుదించి చూపించారు. దాంతో అవి పదునుగా అనిపిస్తాయి. కట్టప్ప బాహు బలిని ఎందుకు చంపా డో తెలుసుకునేందుకు ఇప్పుడు రెండేళ్లు ఎదురు చూడా ల్సిన అవసరం లేదని సూచిస్తూ తొలి భాగాన్ని ముగించారు. 'బాహుబలి: ది కన్‌క్లూజన్' కథతో ద్వితీయార్ధాన్ని భావోద్వేగ భరితంగా చూపించి ప్రేక్షకులను మరోసారి కట్టిపడేశారు. ప్రతి ఎపిసోడ్ హైలెట్‌గా నిలుస్తుంది. రెండు భాగాల్లో తొంభై నిమిషాలకుపైగా సన్నివేశాలను తొలగించినా ఆ ప్రభావం సినిమాపై పెద్దగా కనిపించని వ్యకపోవడం విశేషం. ఒక సినిమాలో అమాంతం సన్నివే శాలు మారినప్పుడు సంగీతం పరంగానూ, విజువల్ కోణంలోనూ సమస్యలొ స్తుంటాయి. ఆ విషయాలపై ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుని రీవర్క్ చేసినట్టు అనిపిస్తుంది.

# పెద్ది కొరియోగ్రాఫర్‌గా జానీమాస్టర్




### రేప్ కేసు నిందితుడిని తీసుకోవడంపై రచ్చ

మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొని గతంలో జైలు జీవితం గడిపిన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ రీఎంట్రీపై టాలీవుడ్‌లో పెద్ద దుమారం రేగుతోంది. ఆయన ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'కి కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తుండగా అతడిని చిత్రబృందం నియమించడంపై నెట్టింట తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొని, పోక్సో చట్టం కింద అరెస్ట్ అయిన వ్యక్తికి మళ్లీ సినీ పరిశ్రమలో పెద్ద హీరో సినిమాలో పనిచేసే అవకాశం ఎలా ఇస్తారంటూ నెటిజన్లు, సినీ వర్గాలు తీవ్ర స్థాయిలో ప్రశ్నిస్తున్నాయి. సినిమా అనేది సమాజంపై బలంగా ప్రభావం చూపే మాధ్యమం. అటువంటి మాధ్యమంలో మహిళలపై నేరాలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తులను తిరిగి తీసుకోవడం ద్వారా టాలీవుడ్ ఎలాంటి సందేశం ఇవ్వదలుచుకుందని పెద్ది చిత్ర బృందంని పలువురు నిలదీస్తున్నారు. రామ్ చరణ్ వంటి అగ్ర హీరోలతో పాటు మైత్రీ మూవీ మేకర్స్ వంటి అగ్ర నిర్మాణ సంస్థలు నైతిక విలువలను మర్చిపోయి.. వివాదాస్పద వ్యక్తులకు పని కల్పించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. కేవలం ప్రతిభ ఉందనే కారణంతో తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొన్నవారిని ప్రోత్సహించడం సినీ పరిశ్రమ నైతికతను ప్రశ్నిస్తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'పెద్ది' వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులో జానీ మాస్టర్‌కు అవకాశం ఇవ్వడం, టాలీవుడ్ పరిశ్రమలో 'మీ టూ' ఉద్యమం స్ఫూర్తిని, మహిళా భద్రత పట్ల ఉన్న నిబద్ధతను నీరుగార్చిందని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# అఖండ-2 కోసం థమన్ మాస్ థీమ్




నందమూరి బాలకృష్ణ హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అఖండ 2: తాండవం' చిత్రంపై భారీ అంచనాలు అంతకంతకు పెరుగుతూ ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్ చిత్రంపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పటికే థమన్ 'అఖండ' సినిమా మ్యూజిక్‌తో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసి ఇప్పుడు 'అఖండ 2' కోసం మరింత పవర్‌ఫుల్, డివైన్ టోన్ సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాటలు, సంగీతంపై దృష్టి పెట్టిన తమన్ శ్లోకాలు వల్లించడంలో ఉద్దండులైన వారిని రంగంలోకి దింపుతున్నాడు. ఇప్పటికే ఉత్తరాది నుంచి మిశ్రా బ్రదర్స్ ను తీసుకు రాగా తాజాగా సర్వేపల్లి సిస్టర్స్ ను తెర మీదకు తీసుకు వచ్చాడు. 'అఖండ 2: తాండవం' కోసం థమన్ అందిస్తున్న శక్తిమంతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను మరింత అద్భుతంగా మార్చేందుకు సర్వేపల్లి సిస్టర్స్ గాత్రాన్ని పాటల కోసం వాడుతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. బాలయ్య ఎంట్రీ సీన్స్ కోసం ప్రత్యేకమైన శివతాండవ రాగాల కలయికతో థమన్ ఒక ఆధ్యాత్మిక మాస్ థీమ్ రూపొందిస్తున్నారు. ఫ్యాన్స్ ఇప్పటికే థమన్ సోషల్ మీడియాలో షేర్ చేసిన చిన్న సౌండ్ స్నిప్ వల్ల ఎగ్జైట్ అవుతున్నారు. బోయపాటి, బాలయ్య కాంబినేషన్ మరోసారి రికార్డులు తిరగరాయ బోతుందన్న నమ్మకం అభిమానుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ చెన్నై పరిసరాల్లో జరుగుతుండగా, మ్యూజిక్ బ్యాక్‌గ్రౌండ్ వర్క్ సమాంతరంగా సాగుతోంది.

# దర్శకుడు ప్రశాంత్ వర్మతో డీల్ చేసుకోలే : డివివి సంస్థ



దర్శకుడు ప్రశాంత్ వర్మ కు తాము అడ్వాన్స్ ఇవ్వలేదని తెలుపుతూ ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పోస్ట్ పెట్టింది. ఇటీవల వరుస సినిమాలు ప్రకటించిన ప్రశాంత్ వర్మ.. వీటి కోసం కొన్ని నిర్మాణ సంస్థల నుంచి అడ్వాన్స్‌లు తీసుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆ నిర్మాణ సంస్థల జాబితాలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ కూడా ఉండడంతో తాజాగా దీనిపై స్పందిస్తూ పోస్ట్ పెట్టింది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఏ ప్రాజెక్ట్ కోసమూ అడ్వాన్స్ ఇవ్వలేదు. మాకు, దర్శకుడికి మధ్య వ్యాపారపరమైన ఒప్పందాలు జరగలేదు. ఏదైనా వార్తను ప్రచారం చేసేముందు అందులో నిజానిజాలు తెలుసుకోవాలని కోరుతున్నాం. ఇలాంటి వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అని నోట్ విడుదల చేసింది. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం చాలా స్క్రిప్టులు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 'మహాకాళీ' , 'అధీర'లను ప్రకటించారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఒక సినిమా విడుదలవుతుందని ఆయన తెలిపారు.

# వేడుకగా నారా రోహిత్ వివాహం

### హాజరైన నారా చంద్రబాబు దంపతులు



టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ ఓ ఇంటి వాడయ్యాడు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అతిరథ మహారాధుల సమక్షంలో ప్రేయసి శిరీష మేడలో మూడు ముళ్ళు వేసాడు నారా రోహిత్. గతేడాది అక్టోబర్ లో నారా రోహిత్- శిరీష్ ల నిశ్చితార్థం జరిగింది. సరిగ్గా ఏడాది తర్వాత ఇప్పుడు పెళ్లి బంధంతో ఒక్కటి అయ్యారు. శిరీషా స్వస్థలం పల్నాడు జిల్లా రెంటచింతల. ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యని అభ్యసించిన శిరీష నటన పై మక్కువతో టాలీవుడ్ లో అడుగుపెట్టింది. నారా రోహిత్ ప్రధాన పాత్రలో నటించిన ప్రతినిధి-2 సినిమాలో రోహిత్ ప్రియురాలిగా నటించింది. అదే సమయంలో వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అదే విషయాన్ని ఇంటి సభ్యులకు చెప్పారు. వారి అంగీకారంతో ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టారు. కాగా ఈ వేడుకకు అటు రాజకీయ, సినీ ప్రముఖులు హాజర్యయారు. రోహిత్ వివాహ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి దగ్గరుండి అన్ని కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే నారాలోకేష్ దంపతులు, నందమూరి బాలకృష్ణ దంపతులు నూతన జంటను ఆశీర్వదించారు. యంగ్ హీరోలు మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస, శ్రీ విష్ణు ఈ వేడుకకు హాజరయి రోహిత్ దంపతులకు విషెష్ తెలిపారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ వేడకలో పాల్గొని వధూవరులను దీవించారు.

# వివాహబంధంలోకి అడుగిడిన అభిషన్ జీవింత్

'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్రంతో దర్శకుడిగా తొలి అడుగులోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అభిషన్ జీవింత్ . తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఉదయం తన ప్రియురాలు అక్కీలతో కలిసి ఏడడగులు వేశాడు. 'టూరిస్ట్ ఫ్యామిలీ' ప్రీ-రిలీజ్ వేడుకలో అభిషన్ తన ప్రియురాలు అక్కీలపై ప్రేమను వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అక్టోబర్ 31న నన్ను పెళ్లి చేసుకుంటావా? అంటూ ప్రపోజ్ చేసి అందరిని షాక్‌కి గురిచేశాడు. అయితే చెప్పిన డేట్ ప్రకారమే నేడు అక్కీలను వివాహం చేసుకున్నాడు అభిషన్. ఈ జంటకి పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ యువ దర్శకుడికి 'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్ర నిర్మాత మాగేశ్ రాజ్ పాసిలియన్ ఒక అద్భుతమైన బహుమతి ఇచ్చారు. తమ తొలి చిత్రానికి మెగా విజయాన్ని అందించినందుకు కృతజ్ఞతగా ఆయన అభిషన్‌కు లగ్జరీ బీఎండబ్ల్యూ కారును వెడ్డింగ్ గిఫ్ట్‌గా అందించారు. దర్శకుడిగా మెప్పించిన అభిషన్ ఇప్పుడు నటుడిగా మెప్పించేందుకు సిద్ధమవుతున్నారు. మలయాళ నటి అనస్వర రాజన్‌తో కలిసి హీరోగా నటిస్తున్న తన తదుపరి చిత్రం షూటింగ్ కూడా పూర్తయింది. రజనీకాంత్ కుమార్తె సౌందర్య రజనీకాంత్ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.



ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787